# పాలమూరు కలెక్టర్‌గా విజయేందిర బోయి

- స్వాగతం పలికిన అదనపు కలెక్టర్, పలుశాఖల అధికారులు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 16 : మహబూబ్‌నగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా విజయేందిర బోయి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అదనపు ఎస్పీ రాములు, ఆర్‌డీవో నవీన్ కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నేరుగా కలెక్టరేట్‌లో నితన చాంబర్‌కు చేరుకొని బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కృష్ణ, డీపీఆర్వో శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పాండు, లీడ్ జిల్లా మేనేజర్ భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలెక్టర్‌కు పూలబొకే లు అందించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తొలిసారిగా తాసీల్దార్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు, బక్రీద్ పండుగ ఏర్పాట్లపై సమీక్షించి, సూచనలు చేశారు.

**కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే యెన్నం**

మహబూబ్‌నగర్ నూతన కలెక్టర్ విజయేందిర బోయిని ఆదివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షాలు తెలిపారు.

**డీఈవోతో పలు అంశాలపై ఆరా ..**

పాలమూరు, జూన్16: మహబూబ్‌నగర్ నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి విజయేందిర బోయిని ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మార్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పాఠశాలలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయుల విధులపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్రశిక్ష అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

# ఏం కొనేటట్లు లేదు.. ఏం తినేటట్లు లేదు



భూత్పూర్‌లో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

- అమాంతంగా పెరిగిన కూరగాయల ధరలు
- ఆందోళనకు గురవుతున్న ప్రజలు

భూత్పూర్, జూన్ 16 : కూరగాయల ధరలు ఉన్నట్టుండి అమాంతం పెరగడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కూరగాయల సంతలో టమాట ధర కిలో రూ.80, పచ్చిమిర్చి కిలో రూ.120, ఉల్లిగడ్డ కిలో రూ.50-60, వంకాయలు, బెండకాయలు, బీరకాయలు కిలో రూ.80గా విక్రయించారు. కూరగాయల ధరలు అకస్మాత్తుగా పెరగడంతో ఎలా కొనాలని ప్రజలు అంటున్నారు. ఇప్పటికే అన్నిరకాల ధరలు పెరిగి ఖర్చులు బోలడవుతున్నాయని, నిత్యావసరమైన కూరగాయల ధరలు ఇంత పెద్ద మొత్తంలో పెరిగితే ఎలా కొనాలని ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి కూరగాయల ధరలు అదుపులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ధరలను అదుపు చేయాలి..**



ధరలు పెరడం వల్ల పేదలు, సామాన్యులు కూరగాయలు కొనాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వారానికి సరిపడా కూరగాయలు కొనాలంటే రూ.500లకు పైగా అవుతున్నాయి. సంపాదనలో పెద్ద మొత్తంలో కూరగాయలకే ఖర్చు అవుతున్నది. ధరలు ఇలా పెరిగితే ఎలా కొనాలి. అధికారులు ధరలను అదుపు చేయాలి.

– నానూనాయక్, చౌలతండా

**మమ్మల్ని నిందించొద్దు..**



కూరగాయల ధరలు మార్కెట్‌లో ఎలా ఉంటే అలా అమ్ముతాం. మార్కెట్‌లో ధరలు పెరిగితే పెంచి అమ్మాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో కూరగాయల ధరలు కొంచెం ఎక్కువగా ఉంటాయి. టమాట, పచ్చిమిర్చి ధర ఎక్కువగా పెరిగింది.

– రాములమ్మ, కూరగాయల వ్యాపారి, భూత్పూర్



విక్రయానికి సిద్ధంగా ఉన్న టమాటలు

# స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపికలు

నారాయణపేట టౌన్, జూన్ 16: హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్‌లోని స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేశ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 నుంచి 25వరకు మండల స్థాయిలో, 29న జిల్లా స్థాయిలో, జులై 11, 12 తేదీల్లో రాష్ట్రస్థాయిలో ఎంపికలు ఉంటాయని, 4వ తరగతి చదువుతున్న 20 మంది బాలురు, 20 మంది బాలికలు ఎంపికలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 2016 ఆగస్టు 31నుంచి, 2017, సెప్టెంబర్-1మధ్య జన్మించి ఉండాలని, ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, మెడిసినల్ బాల్‌పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, మెడికల్ టెస్ట్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆధార్, మూడో తరగతి ప్రోగ్రెస్ కార్డు, పుట్టిన తేదీ, కులం ధ్రువీకరణ పత్రాలు, ఐదు ఫొటోలు తీసుకురావాలని తెలిపారు.

# సివిల్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 16: ఎస్సీ, స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్, హైదరాబాద్‌లో నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 మందిని రాత పరీక్షల ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులై, వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించరాదని, ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 17 నుంచి జూలై 10వరకు TSSTUDYCIRCLE.CO.IN వెబ్‌సైట్‌లో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష జూలై 21న హైదరాబాద్‌లో నిర్వహిస్తారని తెలిపారు. మరిని వివరాలకు 040 23546552, 9885929862 సంప్రదించాలని పేర్కొన్నారు.

# నేటి నుంచి ఎస్టీ గురుకులాల్లో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

పాలమూరు, జూన్16: గిరిజన సంక్షేమ గురుకులాల్లో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందేందుకు విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు సోమవారం నుంచి నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సంగీత ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియ ఈనెల 17 నుంచి 23వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనఫైడ్, ఆధార్‌కార్డు, టీజీయూసెట్ హాల్‌టికెట్, ర్యాంక్‌కార్డు, ఇతర జిరాక్స్‌లతో కౌన్సెలింగ్‌కు రావాలని సూచించారు. వివరాలకు సెల్‌నెంబర్ 79010 97704ను సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులకు నీట్ ఉచిత శిక్షణ

పాలమూరు, జూన్ 16: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న షెడ్యూల్ కులాల బాల,బాలికలకు నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ గౌలిదొడ్డి, చిలుకూరు, నార్సింగి, మహేంద్రహిల్స్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి ఫ్లారెన్స్ రాణి తెలిపారు. ఇందుకు ఇంటర్మీడియట్ ఉతీర్ణులై, నీట్ పరీక్షకు హాజరైన విద్యార్థులు రూ.200లు చెల్లించి ఆన్‌లైన్ ద్వారా www.tgswreis.telangana.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు ఈ నెల 24 వరకు అవకాశం ఉందని తెలిపారు.

# బాధ్యతలు చేపట్టిన పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్



కలెక్టర్ కార్యాలయంలో విభాగాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, జూన్ 16: నారాయణపేట నూతన కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కలెక్టరేట్ ఏవో నర్సింగరావు, డీపీఆర్‌వో రషీద్, వివిధ సెక్షన్‌ల పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు.

# బక్రీద్‌కు ఏర్పాట్లు పూర్తి



దేవరకద్ర : ముస్తాబైన ఈద్గా

దేవరకద్ర, జూన్ 16 : బక్రీద్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు గోపన్‌పల్లి, కోయిల్‌సాగర్, చౌదర్‌పల్లి, బస్వాపూర్ తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అంజద్ అలీ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ఈదుల్ జుహ నమాజ్ సోమవారం ఉదయం 8:30గంటలకు ఉంటుందని, ముస్లింలు ఈద్గాకు చేరుకోవాలన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్

నారాయణపేట, జూన్ 16 : గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని భగత్‌సింగ్ భవన్‌లో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ(అనుబంధం) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ తక్కువ వేతనంతో పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు 3 నుంచి 7నెలల వరకు వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గు చేటైన విషయమన్నారు. పెద్ద గ్రామ పంచాయతీలకు రెండు నుంచి ఐదు నెలలు, చిన్న గ్రామ పంచాయతీలకు 7 నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. కార్మికులు సరిగ్గా పని చేయాలంటే ప్రతి నెలా తప్పకుండా వేతనాలు ఇవ్వాలన్నారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, జీపీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, నరేశ్, పరశురాం, బాలయ్య, బాల్‌రెడ్డి, మహిపాల్ ఉన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

భూత్పూర్, జూన్ 16 : మండలంలోని శేరిపల్లి(హెచ్)గ్రామ శివారులో జాతీయ రహదారిపై శనివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన చోటుచేసుకున్నది. మండలంలో ని తాటికొండకు చెందిన చట్కారి నాగయ్య (50) మేస్త్రీ పని చేస్తూ జీవనం గడిపేవాడు. పనినిమిత్తం శనివారం రాత్రి 10:30 గంటల సమయంలో టీవీఎస్‌పై భూత్పూర్‌కు వస్తుండగా వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వాహనాలు వెళ్లడంతో మృతదేహం నుజ్జునుజ్జయ్యింది. మృతుడి భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



మల్లేశ్ (ఫైల్)

మిడ్జిల్, జూన్16: కుటుంబ కలహాలతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం రాత్రి మండలంలోని రాణిపేటలో చోటుచేసుకున్నది. పోలీసులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కుమ్మరి మల్లేశ్(32)వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి ఇంట్లో భార్యాభర్తలకు మధ్య గొడవ జరిగింది. అర్ధరాత్రి సమయంలో ఇంటి వెనుక భాగంలో ఉన్న చెట్టుకు మల్లేశ్ ఉరేసుకుని ఆత్మహత్మకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి మృతి చెందాడు. వెంటనే వారు పోలీసులకు సమాచారమిచ్చారు. భార్య ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలిపారు. మృతిడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# గ్రామాల్లో పగటి వెలుగులు



పగలే వెలుగుతున్న వీధి దీపాలు

కృష్ణ, ఏప్రిల్ 16 : మండలంలోని పలు గ్రామాల్లో పట్టపగలే కరెంటు స్తంభాలకు లైట్లు వెలుగుతున్నాయి. అవసరం లేకపోయినా విద్యుత్‌ను వినియోగించడం వల్ల ఆ భారమంతా గ్రామ పంచాయతీ ద్వారా ప్రజలపైనే పడుతుందనే విషయం గమనించాల్సి పంచాయతీ పాలకులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజాధనం వృథా అవుతుందని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మండలంలోని గుడెబల్లూర్, ముడుమాల, ములరహరిదొడ్డి తదితర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పేద విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు,పెన్నులను అందజేసిన ప్రేరణ మాధవి సమితి సభ్యులు

జడ్చర్ల టౌన్, జూన్16: ప్రేరణ మాధవి సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక ప్రేరణ మాధవి సమితి కార్యాలయంలో జయపాల్‌రెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా గుండెరావు, జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయలతో పాటు దేశభక్తి, ఆధ్యాత్మికతను గురించి తెలియజేయాలన్నారు. చిన్నతనం నుంచి పిల్లలకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందిస్తే పిల్లల భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో లావణ్య, నర్సింలు, సాయిలు, లక్ష్మీనారాయణ, గోనెల రాధాకృష్ణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథపై నీటి సరఫరాపై సర్వే

దేవరకద్ర, జూన్ 16 : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై గ్రామ పంచాయతీ అధికారులు ఆదివారం ఇంటింటి సర్వే చేపట్టారు. తాగునీటి సరఫరా ఎలా అవుతుందనే విషయంపై కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇంటి యజమాని ఫొటోతో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా నరేశ్



నరేశ్‌ను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

జడ్చర్ల టౌన్, జూన్16: ఆర్యవైశ్య సంఘం జడ్చర్ల నూతన అధ్యక్షుడిగా గుండ నరేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో గుండ నరేశ్‌ను నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలంపల్లి మనోహర్, ముట్పూర్ రవీందర్, గుబ్బ బాలరాజు, మంచన పాండయ్య, దాచేపల్లి చంద్రయ్య పాల్గొన్నారు.

# అ‘పూర్వ’ సమ్మేళనం

జడ్చర్ల టౌన్, జూన్ 16: నవాబ్‌పేట మండలం ఇప్పటూర్ జెడ్పీహైస్కూల్‌లో 1995-96 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. జడ్చర్లలోని ద్వారక హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుని చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. స్వర్గస్తులైన గురువులు, తమతో చదువుకున్న తోటి విద్యార్థులను స్మరిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కైలాసపతి, చిన్నస్వామి, సత్యనారాయణ, రాములు, నర్సింలు, మహేందర్‌రెడ్డి, భీమయ్య, యాదిరెడ్డి, చెన్నయ్య, ఖలీల్, అశోక్, నరేందర్‌గౌడ్, మంజుల, ఇందిర, కల్పన, పుష్ప, ఉమతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అద్దెకు దుకాణ సముదాయాలు

నారాయణపేట, జూన్ 16: మక్తల్‌లోని మినీ స్టేడియంలో ఉన్న ఆరు దుకాణాలను అద్దెకు ఇవ్వనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. కావలసిన వారు రూ.5వేలతో డీవైఎస్‌వో పేరు మీద డీడీ తీసి ఆ రసీదును 22వ తేదీలోపు డీవైఎస్‌వో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. 25న ఉదయం 10గంటలకు మక్తల్‌లోని మినీ స్టేడియంలో దుకాణాల అద్దె వేలం నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 94904 09900 ను సంప్రదించాలని తెలిపారు.

# వైద్య శిబిరం విజయవంతం

నవాబ్‌పేట, జూన్16: మండల కేంద్రంలోని 1వ వార్డులో ఆదివారం జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. గ్రామస్తులకు డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నర్సింహాచారి, సభ్యుడు సుధాకరాచారి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

నారాయణపేట, జూన్ 16: బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ సూచించారు. ఆదివారం జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై బందోబస్తు ఏర్పాట్లపై సూచనలు చేశారు. జిల్లా పరిధిలోని ఈద్గాల వద్ద, ప్రార్థన సమయంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మరాదని, సోషల్ మీడియాపై పూర్తిస్థాయి నిఘా ఉంచుతామని, ఎవరైనా వివాదాస్పదంగా పోస్టులు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలన్నారు.

**పోలీసుల తనిఖీలు..**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఆదివారం జిల్లాలోని నారాయణపేట, మక్తల్, ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ఈద్గాలు, ప్రార్థనా మందిరాలు, ప్రధాన చౌరస్తాలలో పోలీసులు తనిఖీలు చేశారు. బాంబుస్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో బృందాలు తనిఖీలు చేపట్టారు.



ఊట్కూరు : తనిఖీలు నిర్వహిస్తున్న బాంబు స్క్వాడ్ సిబ్బంది

**కలిసి మెలిసి ఉండాలి..**

ఊట్కూర్, జూన్ 16: బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ చంద్రశేఖర్ ముస్లింలకు సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం మక్తల్, ఊట్కూరు పట్టణాల్లో పలు ఈద్గాల వద్ద బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించాలని, సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. తనిఖీల్లో ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR**
**ARB CLAIM PETN NO: 101 OF 2023**

BETWEEN:
**M/S. NEESTHAM CHITS (P) LTD., Mahaboobnagar Branch.,** Represented by its Authorised Signatory Senior Manager Sri. V. Pandu, **..DISPUTANT**
**MBGL-05/06**

**AND**

1. Jamla Rathod, S/o. Chinya Naik Rathod, aged 49 years, R/o. H.No. 3-9, Vathugandla Vllage, Damaragidda Mandal, Narayanpet District-509407., Occ: SGT Teacher, Emp No. 1740905, O/o. Primary School Kamsanpally Village, Damaragidda Mandal, Narayanpet District-509407.
2. Yankya Naik, S/o. Shankar Naik, aged 45 years, R/o. H.No. 12-22, Ward No. 14, Damaragidda Thanda, Damaragidda Mandal, Narayanpet District-509407., Occ: Occ: SGT Teacher, Emp No. 1753737, O/o. Primary School Vathugundla Village, Damaragidda Mandal, Narayanpet District-509407.
3. N. Shiva Kumar, S/o. Balaji, aged 48 years, R/o. H.No. 2-4-3/2, Brahmanwadi, Narayanpet- 509210., Occ: Language Pandit Hindl, Emp No. 1740303, O/o. ZPHS School Bommanpad Village, Narayanpet Mandal & and District.
4. N. Ramu Naik, S/o. Narayana, aged 47 years, R/o. H.No. 6-5, B.N. Reddy Colony, Sheshadri Nagar, Mahaboobnagar-509001., Occ: Postman, O/o. Sub-Post Master, Post Office, Damaragidda SO, Narayanpet District-509407. ... OPPONENTS

Please take notice that the above dispute filed against you for recovery of **Rs. 1,82,820-00** the same is posted to Date: **06-07-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/Arbitrator, Mahaboobnagar District., H.NO, 7-5-108/2/A, Venkateshwara Colony. Mahaboobnagar,. at: District Registratlon Office. at 11-30 AM.,** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

**(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)**
Sd/- **VADYALA SRINIVAS REDDY**,
Advocate (2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERABAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR**
**ARB CLAIM PETN NO: 99 OF 2023**

BETWEEN:
**M/S. NEESTHAM CHITS (P) LTD., Narayanpet Branch.,** Represented by its Authorised Signatory Senior Manager Sri. V. Pandu, **..DISPUTANT**
**NRFL-01/32**

**AND**

1. Shaik Mahaboob Ali, S/o. Shaik Ayyub, aged 27 years, R/o. H.No. 3-16-17, Guttameedi Dhobi Wada, Narayanpet-509210.
2. Kistappa, S/o. Balappa, aged 47 years, R/o. H.No. 13-16-20, Ward No.20, Guttameedi Dhobi Wada, Narayanpet-509210.,Occ: Office Subardinate, Emp No. 1741699, O/o. Veterinary Asst Surgeon, Primary Veterinary Centre, Jaklair Village, Makthal Mandal, Narayanpet District.
3. K. Abhilash, S/o. Srinivas, aged 32 years, R/o. H.No. 3-14-47, Subhash Road, Narayanpet-509210., Occ: Junior Asst, Emp No. 1763940, O/o. Govt. Dist Institute of Education & Training, DIET, Mahaboobnagar-509001.
4. Bhanu Chander Jegiram, S/o. Narsappa, aged 3-14-85/1, Subhash Road, Narayanpet-509210., Occ: Kamati, Emp No. 1749572, O/o. Narayanpet-Muncipality, Narayanpet-509210 ... OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 4,03,400-00** the same is posted to Date: **06-07-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/Arbitrator, Mahaboobnagar District, H.No. 7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar at: District Registratlon Office. at 11-30 AM.,** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

**(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)**
Sd/- **VADYALA SRINIVAS REDDY**,
Advocate (2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఉద్యోగ అవకాశం**

★**NBFC** కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం **15K** నుండి **20K** వరకు ఇవ్వబడును. సం.ప్ర. **8660148086, 9590125555.**
**NT-MBNR**

**CHANGE OF NAME**

★ I, **MOHMMED NAZHARI** W/o : **MOHMMED MUNEER AHAMED,** R/o: 2-199, Anampally Street, Makthal, Narayanpet – 509208, Changed My Name as **MAZHARI BEGUM.**
NT-MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794